1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 166 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 04 మే 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 166 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 04 May 2025 PAGES : 8 PRICE : 3/-


## ఉగ్రవాదులు, వారి మద్దతుదారులపై కఠిన చర్యలు

### పహల్గాం దాడిపై మోదీ వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 3)

ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు.“ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం” అని మోదీ పునరుద్ఘాటించారు.ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. “పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా” అని అన్నారు.ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

## వయోజనులు మూలస్తంభాలు: రాష్ట్రపతి

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 3)

వయోజనులు వివేకానికి, సంప్రదాయానికి మూల స్తంభాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అభిభాషించారు. వారి గౌరవానికి, సంతోషానికి, శ్రేయస్సుకు పూచీ పడటం అందరి బాధ్యత అని ఆమె శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ‘ఏజింగ్ విత్ డిగ్నిటీ’ (గౌరవంగా వార్ధక్యంలోకి) అనే కార్యక్రమంలో పేర్కొన్నారు.



వయోజనులు వివేకానికి, సంప్రదాయానికి మూల స్తంభాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అభిభాషించారు. వారి గౌరవానికి, సంతోషానికి, శ్రేయస్సుకు పూచీ పడటం అందరి బాధ్యత అని ఆమె శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ‘ఏజింగ్ విత్ డిగ్నిటీ’ (గౌరవంగా వార్ధక్యంలోకి) అనే కార్యక్రమంలో పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో, భావితరాలకు మార్గదర్శకత్వం వహించడంలో వయోజనుల మిగతా 2లో

## కొత్త ఓడరేవు నిర్మాణంతో కేరళకు ఆర్థిక స్థిరత్వం: మోదీ

### తిరువనంతపురంలో ప్రారంభించిన ప్రధాని

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 3)

విఝింజమ్ ఓడరేవు ప్రారంభం సందర్భంగా ప్రధాని మోదీకి జ్ఞాపికను బహూకరిస్తున్న అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ. చిత్రంలో కేరళ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్, ముఖ్యమంత్రి పినరయి విజయన్




తిరువనంతపురం: విఝింజమ్ డీప్‌వాటర్ మల్టీపర్పస్ అంతర్జాతీయ ఓడరేవుతో కేరళ ఆర్థిక స్థిరత్వం సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద కార్గో షిప్పులను అనుమతించడం ద్వారా రాబోయే సంవత్సరాల్లో ఈ ఓడరేవు రవాణా సామర్థ్యం మూడు రెట్లు పెరుగుతుందన్నారు. మిగతా 2లో

## మీరు కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా?: జగన్

### రైతుల కష్టాలు పట్టవా? అంటూ ప్రభుత్వంపై జగన్ ఫైర్

### ప్రభుత్వం మార్కెట్లో జోక్యం చేసుకోవడం లేదని విమర్శ

### మిర్చి కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులను మోసం చేసిందంటూ ఆగ్రహం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 3)

రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారి గోడును పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. అన్నదాతలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా, ప్రభుత్వ యంత్రాంగం కనీసం స్పందించకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబును ఉద్దేశించి ట్వీట్ చేశారు. “చంద్రబాబు గారూ%లల% కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడు పట్టించుకోవడం లేదు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు. మీరు, మీ మంత్రులు, యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా?

మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశెనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా?

చంద్రబాబు గారూ... మిర్చి విషయంలో కూడా మీరు రైతులను నమ్మించి మోసం చేశారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు. క్వింటాలు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా, ఒక్క రైతు నుంచి కాని, ఒక్క ఎకరాకు సంబంధించి కాని, ఒక్క క్వింటాల్ గాని కొనకుండా అన్నం పెట్టే రైతులకు సున్నం రాశారు. మిగతా 2లో

## పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత.. ప్రధాని మోదీతో మొదటిసారి ఒమర్ అబ్దుల్లా భేటీ

### ప్రధాని మోదీతో అరగంట పాటు ఒమర్ అబ్దుల్లా భేటీ

### శనివారం ఢిల్లీలోని ప్రధాని నివాసంలో సమావేశం

### పహల్గామ్ ఉగ్రదాడి సహా పలు అంశాలపై సంప్రదింపులు



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 3)

జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ప్రధానమంత్రి అధికారిక నివాసంలో వీరిద్దరి మధ్య భేటీ జరిగిందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశం సుమారు 30 నిమిషాల పాటు కొనసాగింది.ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడితో సహా పలు కీలక అంశాలపై ప్రధానమంత్రి మోదీ, ఒమర్ అబ్దుల్లా చర్చించినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఈ దాడి ఘటన అనంతరం నెలకొన్న పరిస్థితులు, భద్రతాపరమైన అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం.గత నెల 22వ తేదీన పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన విషయం తెలిసిందే. ఈ విషాద సంఘటన తర్వాత ప్రధానమంత్రి మోదీ, ఒమర్ అబ్దుల్లా నేరుగా సమావేశం కావడం ఇదే మొదటిసారి.

## పాక్‌కు మరో షాక్.. ఆ దేశం నుంచి దిగుమతులపై నిషేధం

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 3)

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలోనే దాయాదితో అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న న్యూదిల్లీ తాజాగా మరో గట్టి షాకిచ్చింది. ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై నిషేధం విధించింది. ఈమేరకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది.“పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా సరే పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతించబోం. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే.. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి” అని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్‌లో వెల్లడించింది.



**దిగుమతుల విలువ తక్కువే..**

భారత్-పాకిస్థాన్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ-వాఘా సరిహద్దు. ఇప్పటికే దాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. ఇక, 2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి దాయాది నుంచి మనం చాలావరకు దిగుమతులు తగ్గించుకున్నాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది. కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే దాయాది నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.గణాంకాల పరంగా చూస్తే కూడా.. ఈ దిగుమతుల విలువ చాలా తక్కువే. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి పాక్‌కు 447.65 మిలియన్ డాలర్ల వస్తువులు ఎగుమతి కాగా.. అక్కడినుంచి కేవలం 0.42 మిలియన్ డాలర్ల ఉత్పత్తులను మాత్రమే దిగుమతి చేసుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా భారత్ జరుపుతున్న వాణిజ్యంలో ఇది కేవలం 0.1శాతం మాత్రమే.

**పాక్‌లో ఆ రంగాలపై ప్రభావం..**

విలువ పరంగా ఈ వాణిజ్యం స్వల్పమే అయినప్పటికీ.. పాక్‌లోని కొన్ని పరిశ్రమలు భారత్‌కు చేసే ఎగుమతులపైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ప్లాస్టిక్స్, విలువైన లోహ సమ్మేళనాలు, మినరల్ ఫ్యుయల్స్, నూనె ఉత్పత్తులు, కొన్ని రకాల పిండి పదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణ ద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి దిగుమతి చేసుకునే వస్తువుల్లో ఉన్నాయి. ఇప్పుడు భారత్ వాటిపై మిగతా 2లో

## ఘోరం: ఆలయంలో తొక్కిసలాట.. ఆరుగురి మృతి

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 3)

గోవాలో తీవ్ర విషాదం జరిగింది. శిర్గావ్‌లో గల లైరాయ్ ఆలయంలో అపశ్రుతి చోటుచేసుకుంది. జాతరను పురస్కరించుకొని పెద్ద ఎత్తున భక్తులు రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు మృతిచెందగా.. మరో 50 మంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.శ్రీ లైరాయ్ ఆలయంలో శుక్రవారం నుంచి వార్షిక జాతర ప్రారంభమైంది. దీంతో లైరాయ్ అమ్మవారిని దర్శించుకునేందుకు గోవానలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆ ఆలయంలో అనాదిగా వస్తున్న ‘నిప్పులపై నడిచే’ ఆచారంలో శనివారం తెల్లవారుజామున వేలాది మంది పాల్గొన్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా రద్దీ ఎక్కువై పరిస్థితి అదుపు తప్పింది. భక్తులు ఒకరినొకరు తోసుకోవడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. ఎమర్జెన్సీ సర్వీసెస్ సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపు తెచ్చేందుకు ప్రయత్నించారు. సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. జాతర దృష్ట్యా వచ్చే రద్దీని నియంత్రించేందుకు ఆలయ నిర్వాహకులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని పోలీసులు అనుమానిస్తున్నారు.

**ప్రమాదంపై మోదీ ఆరా..**తొక్కిసలాటలో గాయపడిన వారిని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ మిగతా 2లో



## కుల గణనకు కేంద్రం ఓకే.. ప్రధానికి లేఖ రాసిన తేజస్వీ యాదవ్

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 3)

వచ్చే జనాభా లెక్కల్లోనే కులగణనను చేర్చుతామని కేంద్రం చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నట్లు రాష్ట్రీయ జనతా దళ్ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఇది మన దేశం సమానత్వం వైపు సాగే ప్రయాణంలో ఒక మార్పును తీసుకొచ్చే క్షణమని అందులో పేర్కొన్నారు. కులగణన కేవలం డేటా కాదని, అనేక మంది ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని రాసుకొచ్చారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. కులగణన ఎప్పటికీ ముగిసిపోదని.. ఇది సామాజిక న్యాయం వైపు చేసే సుదీర్ఘ ప్రయాణంలో మొదటి అడుగు మాత్రమేనని అభిప్రాయం వ్యక్తంచేశారు. కులగణన నిర్వహించిన అనంతరం ఆ డేటాను వ్యవస్థాగత సంస్కరణలు చేయడానికి ఉపయోగిస్తారా లేదా మునుపటి కమిషన్‌ల నివేదికల మాదిరిగానే ఉంచేస్తారా అని ప్రధానిని ప్రశ్నించారు. జనాభా లెక్కలు, కులగణన విషయంలో కేంద్ర ప్రభుత్వానికి బిహార్ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఎన్నోఏళ్లుగా ప్రతిపక్షాలు చేస్తున్న కులగణన మిగతా 2లో



## నేను భారతీయుడిని కాదని చెప్పిన క్షణం బాధపడ్డా

### జమ్మూకశ్మీర్ పోలీసు అధికారి

### జమ్మూకశ్మీర్ పోలీసు అధికారి ఇఫ్తికర్ అలీ, 8 మంది తోబుట్టువులకు పాక్ బహిష్కరణ నోటీసులు

### 27 ఏళ్లుగా పోలీస్ శాఖలో సేవలు అందిస్తున్న ఇఫ్తికర్ అలీ

### మేనమామతో ఉన్న భూ వివాదం కారణంగానే కుట్ర జరిగిందని అలీ ఆరోపణ

### జమ్మూకశ్మీర్-లడక్ హైకోర్టు జోక్యం... బహిష్కరణపై స్టే

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 3)

భారతదేశానికి, జమ్మూకశ్మీర్ పోలీసు శాఖకు సేవ చేయడానికే తాను జన్మించానని, తన శరీరంపై ఉన్న గాయాలే దానికి నిదర్శనమని 27 ఏళ్లుగా సేవలందిస్తున్న ఓ పోలీసు అధికారి అన్నారు. తనను, తన తోబుట్టువులను పాకిస్థాన్‌కు పంపించేందుకు కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. కాగా, జమ్మూకశ్మీర్-లడక్ హైకోర్టు సకాలంలో జోక్యం చేసుకోవడంతో ఆ కుటుంబం పాకిస్థాన్‌కు వెళ్లే వారి జాబితా నుంచి తప్పించుకుంది.పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ సమీపంలో ఉన్న మెన్‌ధార్ సబ్-డివిజన్‌లోని సల్వా గ్రామానికి చెందిన 45 ఏళ్ల ఇఫ్తికర్ అలీ గత 27 -మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి

## వయోజనులు మూలస్తంభాలు: రాష్ట్రపతి

కృషి అమూల్యమైనదని రాష్ట్రపతి ఈ సందర్భంగా అన్నారు. “వయోజనులు మన గతానికి భవితవ్యానికి లంకె వంటి వారు” అని ఆమె అభిప్రాయపడ్డారు. వారి సంక్షేమానికి ప్రతి పౌరుడూ కట్టుబడాలని, వారి గతానుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవాలని ముర్ము సూచించారు. పెద్దల ఉనికిని గౌరవించాలని, వారి సలహా సూచనలకు విలువ ఇవ్వాలని, వారితో సహచర్యాన్ని ఆస్వాదించాలని రాష్ట్రపతి కోరారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలు, వివిధ సంస్థలు నిర్వహించే కార్యక్రమాల సమగ్ర సమాచారాన్ని ఒకే చోట అందించే వయోజన సంక్షేమ యాప్‌ను ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రారంభించారు. వయోజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలను ఆమె ప్రశంసించారు.

## కొత్త ఓడరేవు నిర్మాణంతో కేరళకు ఆర్థిక స్థిరత్వం: మోదీ

కేరళలో పర్యటించిన ప్రధాని రాజధాని నగరమైన తిరువనంతపురం సమీపంలో రూ.8,686 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఓడరేవును ప్రారంభించారు. అనంతరం మోదీ మాట్లాడుతూ.. ఈ ఓడరేవును గౌతమ్ అదానీ చాలా గొప్పగా నిర్మించారని, గుజరాత్‌కు చెందిన ఆయన.. ఇలాంటి ఓడరేవును అక్కడ ఎందుకు కట్టలేదని గుజరాతీలు అదానీపై అసంతృప్తి వ్యక్తం చేస్తారేమో అని సరదాగా వ్యాఖ్యానించారు.

## మీరు కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా?: జగన్

మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3 వేల కోట్లు పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు ఖర్చుచేశాం. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నాం. మీరు కొత్తగా ఏమీ చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా? పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయించడం దారుణం కాదా? ఇందులో కూడా కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు ఉన్నాయా?

ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారు. జనాభాలో 60శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారితీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? వెంటనే ప్రభుత్వం తరఫున మార్కెట్లో జోక్యం చేసుకోవాలని, కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను” అంటూ జగన్ స్పష్టం చేశారు.

## ఘోరం: ఆలయంలో తొక్కిసలాట.. ఆరుగురి మృతి

పరామర్శించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ తనకు ఫోన్ చేసిన ప్రమాదంపై ఆరా తీసినట్లు తెలిపారు. అన్ని విధాలా అండగా ఉంటామని కేంద్రం భరోసా ఇచ్చినట్లు పేర్కొన్నారు.

## కుల గణనకు కేంద్రం ఓకే.. ప్రధానికి లేఖ రాసిన తేజస్వీ యాదవ్

డిమాండ్లను ఎన్డీఏ ప్రభుత్వం పట్టించుకోకుండా.. దేశ ప్రజల్లో విభజనలు చేయడం సరైన చర్య కాదని పేర్కొందన్నారు. బిహార్ కుల సర్వే చేపట్టినప్పుడు కూడా పదేపదే దానిని అడ్డుకుందని గుర్తు చేశారు. ఆలస్యంగా అయినా కేంద్రం సరైన నిర్ణయం తీసుకుందని అన్నారు. దీనివల్ల సమాజంలో చాలాకాలంగా అణచివేతకు గురవుతున్న ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. జనాభా గణన డేటా సామాజిక రక్షణ, రిజర్వేషన్ విధానాల సమగ్ర సమీక్షకు ఉపయోగపడేలా ఉండాలని తేజస్వీ అన్నారు. అదేవిధంగా రిజర్వేషన్లపై ఉన్న ఏకపక్ష పరిమితిని కూడా పునఃపరిశీలించాలని కేంద్రాన్ని కోరారు.

జనాభా లెక్కల్లోనే దేశంలో కులగణనను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు.

## నేను భారతీయుడిని కాదని చెప్పిన క్షణం బాధపడ్డా

ఏళ్లుగా జమ్ముకశ్మీర్ పోలీసు శాఖలో పనిచేస్తున్నారు. అనేక ప్రశంసలు, పురస్కారాలు అందుకున్నారు. అయితే, గత వారం అలీతో పాటు ఆయన ఎనిమిది మంది తోబుట్టువులు – మహ్మద్ షఫీక్ (60), నష్రూన్ అఖ్తర్ (56), అక్సీర్ అఖ్తర్ (54), మహ్మద్ షకూర్ (52), నసీమ్ అఖ్తర్ (50), జుల్ఫ్‌కార్ అలీ (49), కోసెర్ పర్వీన్ (47), షాజియా తబస్సుమ్ (42)లకు భారత్ విడిచి వెళ్లాలంటూ నోటీసులు అందాయి. పీవోకే నుంచి వచ్చినట్లు భావిస్తున్న మరికొందరితో పాటు వీరిని కూడా పంజాబ్‌కు తరలించి, అక్కడి నుంచి పాకిస్థాన్‌కు పంపేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

దీనిపై ఇష్తికర్ అలీ కుటుంబం హైకోర్టును ఆశ్రయించింది. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ రాహుల్ భారతి, పిటిషనర్లను జమ్ముకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం విడిచి వెళ్లమని బలవంతం చేయవద్దని ఆదేశిస్తూ బహిష్కరణపై స్టే విధించారు. ఈ ఆదేశం ప్రతివాదుల అభ్యంతరాలకు లోబడి ఉంటుందని పేర్కొన్నారు. పిటిషనర్ల ఆస్తి వివరాలపై అఫిడవిట్ దాఖలు చేయాలని పూంచ్ డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశిస్తూ, తదుపరి విచారణను మే 20కి వాయిదా వేశారు.

ఈ బహిష్కరణ నోటీసు వెనుక తన మేనమామతో ఉన్న భూవివాదమే కారణమని ఇష్తికర్ అలీ ఆరోపిస్తున్నారు. “మాకు దాదాపు ఐదు హెక్టార్ల భూమి ఉంది. మరో రెండు హెక్టార్లను మా మేనమామ అక్రమంగా ఆక్రమించుకున్నారు. మా భూమిని తిరిగి ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే వారు ఈ కుట్ర పన్నారు” అని అలీ పేర్కొన్నారు.

అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, అలీ తల్లిదండ్రులు ఫఖుర్ దిన్, ఫాతిమా బీ 1965 యుద్ధ సమయంలో పీవోకేకు వెళ్లి, అక్కడి ట్రాల్‌ఖల్ శరణార్థి శిబిరంలో కొన్నేళ్లు గడిపి, 1983లో తమ పిల్లలతో సహా తిరిగి సల్వా గ్రామానికి వచ్చారు. 1997-2000 మధ్యకాలంలో జమ్ముకశ్మీర్ ప్రభుత్వం వారిని శాశ్వత నివాసితులుగా గుర్తించింది. అయితే, వారి పౌరసత్వ దరఖాస్తు మాత్రం కేంద్ర ప్రభుత్వం వద్ద ఇంకా పెండింగ్‌లో ఉంది.

“మా తల్లిదండ్రులు, పూర్వీకులంతా ఈ గ్రామంలోనే ఖననం చేయబడ్డారు. మా కుటుంబానికి ఇక్కడ శతాబ్దాల చరిత్ర ఉంది. మా కుటుంబంలో సైన్యంలో పనిచేస్తున్న వారితో సహా 200 మందికి పైగా సభ్యులున్నారు. ఇలాంటి సమయంలో ఈ నోటీసు రావడం మాకు దిగ్భ్రాంతి కలిగించింది” అని అలీ తెలిపారు. ప్రస్తుతం ఆయన మాతా వైష్ణో దేవి పుణ్యక్షేత్రానికి బేస్ క్యాంప్ అయిన కత్రాలో విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

“నేను ఈ దేశానికి చెందిన వాడిని కాదని చెప్పడం జీవితంలో అత్యంత బాధాకరమైన క్షణం. నేను పాకిస్థాన్‌కు చెందినవాడిని కాదు, అక్కడ నాకెవరూ లేరు. నేను భారతీయుడిని, ఇదే నా దేశం. పోలీసు శాఖను నా ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమిస్తున్నాను. దేశం కోసం ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధం” అని అలీ ఉద్వేగంగా అన్నారు.

పీవోకేకు చెందిన వాళ్లమనే కారణంగా తనను శత్రు దేశానికి అప్పగించరని భావిస్తున్నామని, ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా నాయకత్వంపై తనకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన అన్నారు. క్లిష్ట సమయంలో తమకు అండగా నిలిచిన న్యాయవాదుల బృందానికి, సామాజిక కార్యకర్త సఫీర్ చౌదరికి అలీ కృతజ్ఞతలు తెలిపారు.

## పాక్‌కు మరో షాక్..

## ఆ దేశం నుంచి దిగుమతులపై నిషేధం

నిషేధం విధించడంతో పాక్‌లో ఆయా రంగాల పరిశ్రమలు కుదేలయ్యే అవకాశం ఉంది.

**పాక్ ఓడలు రావొద్దు..**

మరోవైపు, పాకిస్తాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆ దేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విధించింది. మర్చెంట్ షిప్పింగ్ చట్టం, 1958లోని 411 సెక్షన్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆంక్షలు తక్షణమే అమల్లోకి వస్తాయని వెల్లడించింది. అటు భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. ఇప్పటికే పాక్ విమానాలకు మన గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే.

## అన్నపురెడ్డి చిన్న కొండారెడ్డి మృతికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 3)

తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు జగనన్న కాలనీ నందు అన్నపురెడ్డి చిన్న కొండారెడ్డి మృతి చెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు కొండారెడ్డి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

## పీఎన్ఆర్ ఫర్నిచర్స్, హోం నీడ్స్‌ను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి




(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, మే 3)

పట్టణంలోని ఎండీవో కార్యాలయం సమీపంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పానుగంటి నరసింహారావు నూతనంగా ఏర్పాటు చేసిన పీఎన్ఆర్ ఫర్నిచర్స్, హోమ్ నీడ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పూజా కార్యక్రమంలో పాల్గొని ఫర్నిచర్స్ షాప్ మంచి లాభాలతో ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి నరసింహారావు కుటుంబ సభ్యులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పై పరిష్కార వేదిక



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 3)

మండలంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో సోమవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఉంటుందని తహసీల్దార్ వి పుల్లారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపార. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి సోమవారం ఉదయం 10 గంటలకు పాల్గొంటారని, మండలంలోని రెవెన్యూ సమస్యలు, నీటిపారుదల, త్రాగునీరు విద్యుత్ సమస్యలు వంటి వివిధ సమస్యల పరిష్కారానికి అర్జీలు స్వీకరించి వెంటనే సమస్యలను పరిష్కరిస్తారని ఆయన తెలిపారు.

## కొత్తపాలెంలో నీటి కష్టాలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 3)

మండలంలోని కొత్తపాలెం గ్రామంలో తాగునీరు, వాడుక నీరు గత మూడు రోజుల నుంచి నిలిచిపోవడంతో గ్రామంలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పశుపోషణ రైతులు మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో గేదలకు, మేకలకు నీరు లేకపోవడంతో దాహంతో వడదెబ్బలు తగిలే ప్రమాదం ఉందని వారు వాపోతున్నారు. గ్రామంలోని ప్రజలు స్వచ్ఛందంగా ట్యాంకర్ సహాయంతో నీటిని ప్రతి ఇంటికి సరఫరా చేస్తున్నారు. ఇకనైనా సంబంధించిన అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోని గ్రామంలో నీటి కొరత లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# స్వల్ప వ్యవధిలో పాపని గుర్తించి తల్లిదండ్రుల చెంతకు చేర్చిన ప్రకాశం పోలీసులు




### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ స్వీయ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు

### తమ పాపను సురక్షితంగా అప్పగించినందుకు జిల్లా ఎస్పీ, పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 3)

గత నెల 30న సుమారు ఉదయం 09.30 గంటలకి సింగరాయకొండ, బాలిరెడ్డి నగర్‌కు చెందిన ఫిర్యాది చిలకూరి హరికృష్ణ సన్‌ఆఫ్ రమణయ్య,29 సంవత్సరాలు, కులం యానాది యొక్క కుమార్తె ఐశ్వర్య , 3 సంవత్సరాలు సింగరాయకొండ రైల్వే స్టేషన్ లో తప్పిపోయినట్లు ఈ నెల 1వ తేదీన ఇచ్చిన ఫిర్యాది మేరకు సింగరాయకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సింగరాయకొండ సీఐ సీహెచ్ హాజరత్తయ్య, ఎస్ఐ బి మహేంద్ర వారి సిబ్బందితో మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తూ, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తూ సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ ఆదేశాల మేరకు నిర్మించిన సీసీ కెమెరాలు ద్వారా పాపను ఏ మార్గం వైపు తీసుకుని వెళ్లారో వివిధ ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, పాప యొక్క ఫోటోను అన్ని వాట్సఅప్ గ్రూపుల్లోనూ, అన్ని విలేజ్ వాట్సప్ గ్రూపుల్లోనూ, షేర్ చేయడంతో, పాంప్లెట్లును పంచారు. అన్ని కోణాలలో దర్యాప్తు చేసి నెల్లూరు జిల్లా, వలేటివారిపాలెం మండలంలో పాపను గుర్తించి శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు. పిల్లల భద్రత పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. మా పాపను క్షేమంగా తిరిగి అప్పగించిన పోలీసులకు మేము జీవితాంతం రుణపడి ఉంటామని, క్షణం క్షణం యుగంగా గడిచిందని, మా పాప క్షేమంగా ఉందో లేదో అని ప్రతి క్షణం భయంతో వణికిపోయామని, పోలీసులు చూపిన చొరవ, చేసిన ప్రయత్నాలు వెలకట్టలేనివని, వారికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. పాపను తిరిగి తల్లిదండ్రుల చెంతకు చేర్చినందుకు జిల్లా ఎస్పీ , సింగరాయకొండ పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పాపను గుర్తించుటలో అత్యంత ప్రతిభ కనపరిచిన సింగరాయకొండ సీఐ సీహెచ్ హాజరత్తయ్య, సింగరాయకొండ ఎస్ఐ బి మహేంద్ర, వారి సిబ్బంది హెచ్‌సీ జి రమేష్, హెచ్‌సీ డి తిరుపతి స్వామి, సీహెచ్ చిన్న, పీసీ సుమన్, పీసీ ఖాజా, పీసీ చంద్రశేఖర్ లను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.






షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 04.05.24 ఆదివారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## ప్రతి ఫిర్యాదు పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం
## ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం
## రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి






**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మే 3)**
ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం మర్రిపూడి తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలపై నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. ప్రజల నుంచి వచ్చిన ప్రతి పిర్యాదును పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. ఇవాళ మొత్తం 250కి పైగా ప్రజల నుంచి వినతులు స్వీకరించాం.

వాటిలో 100 కి పైగా రెవిన్యూ సమస్యలే వీటిపై జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. నేడు 25 రెవెన్యూ వినతులు పరిష్కరించాం, మరో 70 వినతులు 15 రోజుల్లో పరిష్కరిస్తామని అధికారులు చెప్పారు. గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ వంటి సమస్యలు కూడ త్వరలో పరిష్కరిస్తాం. భూ ఆక్రమణల ఫిర్యాదులపై విచారణ జరిపి నిజమని తేలితే భాద్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. సోమవారం నాడు పొన్నూరులో రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహిస్తున్నారు, ఐవీఆర్ఎస్ ద్వారా కాల్ చేసి ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.

**ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం...**
రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అమరావతి పున:ప్రారంభం సభకు (తరువాయి 4లో...)



# నీట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 3)**
ఆదివారం ఒంగోలులో జరిగే నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా శనివారం పరిశీలించారు. డిఆర్ఆర్ఎం మున్సిపల్ హైస్కూల్, జవహర్ నవోదయ, కేంద్రీయ విద్యాలయం, డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కాలేజి, పాలిటెక్నిక్ కాలేజీలను ఈ పరీక్షలకు సెంటర్లుగా ఏర్పాటు చేసారు. ఈ నేపధ్యంలో పరీక్షల నిర్వహణకు వీటిల్లో చేసిన ఏర్పాట్లను కలెక్టరు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ 5 సెంటర్లలో 1473 4

# వైద్య, ఆరోగ్య రంగంలో పెను మార్పులకు శ్రీకారం

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 3)**
కూటమి ప్రభుత్వం గత పది నెలలుగా వైద్య ఆరోగ్య రంగంలో పెను మార్పులకు శ్రీకారం చుట్టినట్లుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో 5 పడకల డయాలసిస్ సెంటర్ ను మంత్రి సత్య కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గం తన సొంత నియోజకవర్గం లాంటిదన్నారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సహచర్యంలో ఉదయగిరి తో ప్రత్యేక అనుబంధం నెలకొందన్నారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ పథకం కింద గత ప్రభుత్వంలో 5 సంవత్సరాల కాలంలో కేవలం 21 ఏర్పాటు చేస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పది నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 18 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. అందులో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మూడు డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్రంలో డయాలసిస్ రోగులు పెరుగుతున్న వైనంపై శాస్త్రీయంగా పరిశోధించామని, కేవలం గత ప్రభుత్వంలో నాణ్యతలేని మద్యం తాగటం వల్లనే కిడ్నీ కేసులు విపరీతంగా పెరిగినట్లుగా గమనించామన్నారు. గత ప్రభుత్వం ప్రజారోగ్యంతో చెలగాటమాడటంతో కొన్ని వేల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి రోడ్డున పడ్డాయన్నారు. (తరువాయి 4లో...)



# షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్
# ప్రాథమిక వైద్యశాల సమీపంలో వెలిగిన వీధి లైట్లు


షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

ప్రాథమిక వైద్యశాల సమీపంలో వీధిలైట్లు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 2)
స్థానిక ప్రాథమిక వైద్యశాల నందు వీధిలైట్లు వెలగక పోవడంతో రాత్రి సమయంలో ప్రాథమిక వైద్యశాలకు చికిత్స నిమిత్తం వచ్చే రోగులకు వీధిలైట్లు లేకపోవడంతో భయభ్రాంతులకు చెందుతున్నారు. వైద్యశాలకు వెలుపల భాగంలో పిచ్చి మొక్కలు చిల్ల చెట్లు ఉండటంతో రాత్రి సమయంలో వైద్యశాలలోకి పాములు, జెర్రీలు వస్తున్నాయని సిబ్బంది భయంతో బెంబేలు చెందుతున్నారు. సంబంధించిన అధికారులు పట్టించుకుని వీధిలైట్లు వేయాలని సిబ్బంది ప్రజలు తెలిపారు.



4



# ఎమ్మెల్యే కందులతో మైనార్టీ వ్యవహారాల సలహాదారు

## ఎం ఏ షరీఫ్ మర్యాదపూర్వక భేటి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మే 3)**
రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారు, మాజీ శాసనమండలి చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ షరీఫ్ శనివారం మార్కాపురం పట్టణానికి విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ నందు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో మర్యాదపూర్వక భేటి అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ముస్లింలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి వారిరువురు (తరువాయి 4లో...)

# రైతులపై జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారు

## అధికారంలో ఉన్న ఐదేళ్ల జగన్ ఏనాడైనా రైతుల గురించి పట్టించుకున్నారా ?
## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
## మీడియాతో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



4

# వైద్య, ఆరోగ్య రంగంలో పెను మార్పులకు శ్రీకారం





అయితే ప్రస్తుత ప్రభుత్వం నాణ్యమైన మెరుగైన అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద 4200 కోట్ల రూపాయల నిధులను వ్యయం చేస్తున్నామన్నారు. అదేవిధంగా స్టెమి కార్యక్రమం ద్వారా దాదాపు 2800 మంది ప్రాణాలు కాపాడామన్నారు. గుండెపోటుకు గురైన వారికి గోల్డెన్ అవర్ లో అందించేందుకు 45000 ఖరీదు చేసే ఇంజక్షన్లను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా నాలుగు కోట్ల పది లక్షల మందికి ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు మూడు కోట్ల మందికి పరీక్షలు నిర్వహించామన్నారు. వివిధ రకాల క్యాన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తించినట్లయితే ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుకోసమే ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్లు పెట్టేందుకు నిర్ణయించామన్నారు. అదేవిధంగా ఉదయగిరి నియోజకవర్గంలో పిపిపి పద్ధతిలో 100 నుండి 200 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించేందుకు అనుమతిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించే ఏకైక ప్రభుత్వం తమదన్నారు. ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి శాఖలో ఎన్నో విధాల మార్పులు తెచ్చారన్నారు. ముఖ్యంగా కార్డియాక్ అరెస్టు అయిన వారి విషయంలో 45000 ఖరీదు చేసే ఇంజక్షన్లను ప్రభుత్వ వైద్యశాలల్లో అందుబాటులో ఉంచి ఉచితంగా అందజేయడం గొప్ప విషయమన్నారు. అలాగే నియోజకవర్గంలోని 83 విలేజ్ క్లినిక్లలో పనిచేసే సిబ్బంది అలసత్వం వీడి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అదేవిధంగా ఉదయగిరి జిల్లా కేంద్రానికి సుదూరంగా ఉన్న దృష్ట్యా ఆరోగ్యపరంగా మరిన్ని వసతులు కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి , కంభం విజయరామిరెడ్డి , వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, డి సి హెచ్ ఎస్ మునుస్వామి, ఇతర బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

# రైతులపై జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారు

(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, మే 3)

రైతులపై వైసీపీ అధినేత జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం మద్దిపూడిలో రైతులకు యంత్ర పరికరాలు, స్ప్రేయర్లు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులపై జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లు జగన్ ఏనాడైనా రైతుల గురించి పట్టించుకున్నారా? వైసీపీ పాలనలో వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. గత 5 ఏళ్ళు రైతుల్ని విత్తనం నుంచి విక్రయం వరకు దగా చేసింది మీరు కాదా? ప్రాజెక్టు గేట్లకు గ్రీజు పెట్ట లేని వాళ్ళు కూడా వ్యవసాయం, రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదం. మాది రైతు సంక్షేమ ప్రభుత్వం. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే మా ప్రభుత్వ ధ్యేయమని, అన్న దాతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విధాల అండగా ఉన్నారని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు.



# నీట్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు చెప్పారు. ప్రతి సెంటరుకు రెవెన్యూ, పోలీసు శాఖల తరపున ప్రత్యేక నోడల్ అధికారులను నియమించామన్నారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డిఆర్ఓ బి చిన ఓబులేసు, పరీక్షల నిర్వహణ సిటి కో ఆర్డినేటర్ మనీష్, ఇతర అధికారులు ఉన్నారు.







# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

వచ్చిన జన సందోహం చూసి వైసీపీ నేతలకు కళ్ళు బైర్లు కమ్మాయి. రూ.49 వేల కోట్ల పనులతో అమరావతికి పునరుజ్జీవం మొదలైంది. ప్రధాని మోదీ సహకారం సీఎం చంద్రబాబు విజన్‌తో ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి రూపుదిద్దుకోవడం తథ్యం. అమరావతి, పోలవరం నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్ రూపు రేఖలు మారనున్నాయని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.





# షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 3)

స్థానిక ప్రాథమిక వైద్యశాల సమీపంలో శుక్రవారం "ప్రాథమిక వైద్యశాల సమీపంలో వెలగని వీధిలైట్లు" అనే శీర్షిక పేరుతో షణ్ముఖ



వెలుగు దినపత్రికతో కథనం ప్రచురితమైంది. దీనిపై విద్యుత్‌శాఖ అధికారులు తక్షణమే స్పందించారు. శనివారం వైద్యశాల సమీపంలో విద్యుత్‌శాఖ లైన్‌మెన్ రంగారెడ్డి వీధిలైట్లు మరమ్మత్తులు చేసి లైట్లను బిగించారు. వీధిలైట్లు బిగించినందుకు వైద్యశాల సిబ్బంది విద్యుత్‌శాఖ అధికారులకు, షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రతినిధికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే కందులతో మైనార్టీ వ్యవహారాల సలహాదారు

కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మార్కాపురం పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలి, జనసేన నాయకులు సాధిక్, ఇతర టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# పేద ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి కూటమి ప్రభుత్వం

## అల్లీపురం పీహెచ్‌సీకి మౌలిక వసతులు కల్పిస్తాం - మంత్రి సత్యకుమార్ యాదవ్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 3)

రాష్ట్రంలో పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థను నిర్మించేందుకు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లతో కలసి అల్లీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ అల్లీపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మౌలిక వసతుల కల్పనకు 1 కోటీ 25 లక్షలు అవసరం అవుతాయని అంచనా వేశామని అన్నారు.తక్షణమే స్పందించి 30 లక్షల రూపాయల ఎంపీ లాడ్స్ నిధులను మంజూరు చేసిన రాజ్యసభ సభ్యులు మస్తాన్ రావు ముందుకు వచ్చారని అందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.. శాఖపరమైన నిధులను జతచేసి అల్లీపురం పీహెచ్సీ కు మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో డాక్టర్ల,సిబ్బంది కొరత తీవ్రంగా ఉందనీ ,దానిని తగ్గించడానికి పెద్దయెత్తున నియామకాలు చేపడుతున్నామన్నారు.. ఇటీవలే రాష్ట్రంలోని 17 టీచింగ్ హాస్పిటల్స్ ను సమీక్షించగా చాలా ఖాళీలను గుర్తించామన్నారు. సెకండరీ ఆరోగ్యంలో, టీచింగ్ హాస్పిటల్స్ లో ఖాళీలను భర్తీ చేయుటకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి నియోజక వర్గంలో 100 నుండి 300 పడకలు కలిగిన ఆసుపత్రులకు పబ్లిక్,ప్రైవేట్ పార్టనర్ షిప్ లో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసు కుంటున్నామన్నారు.అదేవిధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పి పి పి పద్ధతిలో 100 నుండి 200 పడకల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. స్పెషలిస్ట్ ల నియామకం వాక్ ఇన్ ఇంటర్వ్యూల ద్వారా కూడా చేపట్టేందుకు చర్యలు తీసు కుంటున్నామన్నారు.అదేవిధంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్ ను గుర్తిస్తే ప్రాణాపాయం తప్పుతుందన్నారు. అలాగే పది రకాల దీర్ఘ వ్యాధులను గుర్తించి వాటిని జిల్లాల వారీగా మ్యాపింగ్ చేసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ తో అనుసంధానం చేసి సరైన చికిత్స విధానంను రూపొందిస్తామన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలను ఆరోగ్యపరంగా సంరక్షించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేష్ రెడ్డి,డిఎంహెచ్వో డాక్టర్ సుజాత, స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.









# దశాబ్దాల బీసీల పోరాటానికి ప్రధాని ముగింపు చెప్పారు

## జటిల సమస్యల పరిష్కారం మోడీకే సాధ్యం

## ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వీర భద్రాచారి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 3)

భారత దేశానికి దశాబ్దాలుగా సవాళ్ళుగా మారిన అనేక జటిలమైన సమస్యలు పరిష్కారంలో ప్రధాని నరేంద్రమోడీ విజయవంతంగా తన పాలన సాగిస్తున్నారని ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకులు జి వీరభద్రాచారి కొనియాడారు. శనివారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రానున్న జనగణనలో కులగణన కూడా చేయాలన్న నిర్ణయం తీసుకున్న మోడీ ప్రభుత్వం అభినందనీయమన్నారు. దశాబ్దాలుగా దేశ వ్యాప్తంగా బీసీలు సంఘటితమై ఉద్యమిస్తున్న అంశానికి నేడు ముగింపు చెప్పిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. జనాభాలో సగంగా,ఓటర్లలో సగంగా ఉన్న బీసీల ఆకాంక్ష నేడు కులగణనతో నెరవేరుతుందని అన్నారు.దేశాన్ని అత్యధిక కాలం పాలించిన కాంగ్రెస్ బీసీలను విస్మరించిందని, అధికారంలో ఉన్నపుడు బీసీ కుల గణన పై నోరెత్తని రాహుల్ గాంధీ ప్రతిపక్షంలో ఉన్నపుడు మాత్రం రంకెలు వేస్తున్నారని వీరభద్రాచారి ఎద్దేవా చేశారు.దేశంలో త్రిపుల్ తలాక్ ఆర్టికల్ 369,రామ జన్మభూమి, వక్ఫ్ సవరణ బిల్లు,నేడు బీసీ కులగణన లాంటి సమస్యలు పరిష్కారం ఆయన సంక్షేమ సమర్ధ పాలనకు అద్దం పడుతుందన్నారు. ప్రధాని మోడీపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని, వెనక్కు తీసుకోవాలన్నారు. బీసీ ప్రధానిగా బీసీల పురోగతి మోడీ తోనే సాధ్యమని వీర భద్రాచారి విశ్వాసం వ్యక్తం చేశారు.



# సామాన్య భక్తులకు పెద్దపీట ప్రతిఒక్కరూ సంతృప్తి చెందేలా ఏర్పాట్లు

## 8 నుంచి 14వ తేదీ వరకు పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు భక్తులకు ఉచితంగా స్వామివారి లడ్డూ ప్రసాదం పంపిణీకి శ్రీకారం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 3)

సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ, ప్రతిఒక్కరూ సంతృప్తి చెందేలా పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. శనివారం ఉదయం పెంచలకోనలో బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి మంత్రి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించే



బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, ఫెస్టివల్ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. గతంలో లేనివిధంగా ఈ బ్రహ్మోత్సవాల్లో గరుడ సేవ, కళ్యాణోత్సవం రోజుల్లో భక్తులకు ఉచితంగా స్వామివారి లడ్డూ ప్రసాదం పంపిణీకి శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి ఆనం చెప్పారు. వేసవి దృష్ట్యా భక్తులకు ఇబ్బంది లేకుండా క్యూలైన్లలో వాటర్ బాటిల్స్, మజ్జిగ, చంటి బిడ్డలకు పాలు బిస్కెట్లు అందించాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు, హెడ్ కౌంటు మిషన్, 24 గంటలు పని చేసేలా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. శాంతి భద్రతలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన పోలీసు సిబ్బందిని నియమించాలన్నారు. పెంచలకోనకు వచ్చే రహదారులన్నీ కూడా గోతులమయం లేకుండా తాత్కాలికంగా రోడ్లను మరమ్మతులు చేసి భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని, తరలించే వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని, వాటర్ ట్యాంకులను కూడా అందుబాటులో ఉంచుకోవాలని వెంకటగిరి మున్సిపల్ అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అంబులెన్స్ లు, అగ్నిమాపక వాహనాలను అందు బాటులో ఉంచుకోవాలన్నారు. అటవీ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ భక్తుల రక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రసాదాలు, దర్శనం, వసతి సౌకర్యాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, దేవాదాయ, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మున్సిపల్, ఆర్ అండ్ బి, మెడికల్ అండ్ హెల్త్ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు. ఫెస్టివల్ కమిటీ సభ్యులు ఈ పదవులను హోదాగా భావించకుండా భక్తులకు సేవ చేసేందుకు వచ్చిన బాధ్యతగా భావించి పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. భక్తుల రద్దీ దృష్ట్యా అవసరమైన బస్సులను నడిపేందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉండాలన్నారు. సామాన్య భక్తులను స్నేహపూర్వకంగా గౌరవిస్తూ, వారికి సంతృప్తికరంగా స్వామి దర్శనం చేయించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు, ఫెస్టివల్ కమిటీ సభ్యులు పనిచేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు.

### దేవాదాయ శాఖలో నూటికి నూరు శాతం హామీలు అమలు

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాదాయ శాఖకు సంబంధించి నూటికి నూరు శాతం హామీలను అమలు చేశామని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దేవాలయాల్లో ధూప ,దీప నైవేద్యాలకు 5వేల నుంచి రూ.10వేలకు పెంచామని, ఆలయాల్లో పనిచేసే వేదపండితులకు 15 వేలు గౌరవ వేతనం అందిస్తున్నామని, వేద విద్యను అభ్యసించిన వేద విద్యార్థులకు మూడేళ్ల పాటు నెలకు 3000 చొప్పున సంభావన కింద అందిస్తూ, వేద విద్యను తమ ప్రభుత్వం గౌరవిస్తుందని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. ఆలయాల్లో నాయి బ్రాహ్మణులకు 25వేలు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకున్నామని, ఆలయ పాలక మండళ్లలో ఒక బ్రాహ్మణునికి, ఒక నాయీ బ్రాహ్మణునికి చోటు కల్పిస్తూ ఉత్తర్వులు అందించామని మంత్రి స్పష్టం చేశారు. ఆలయాల పట్ల ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తూ ఆగమ శాస్త్రాలను, హిందూ ధర్మ శాస్త్రాన్ని కాపాడటమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫెస్టివల్ కమిటీ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, నెల్లూరు ఆర్డీవో అనూష, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, ఈవో శ్రీనివాసులురెడ్డి, డిఎస్పి వేణుగోపాల్, ఫెస్టివల్ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# భూసేకరణను వ్యతిరేకిస్తూ వివిధ ప్రజా సంఘాలతో సమావేశం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 3)

విజయవాడలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సోలార్, భారత్ పెట్రోలియం పరిశ్రమలకు భూసేకరణ చేయటానికి వ్యతిరేకిస్తూ వివిధ ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి వడ్డే శోభ నాదేశ్వరరావు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ పరిశ్రమలు కరేడు గ్రామంలో ఏర్పాటు చేయడం తగదని కాకినాడ బందరు మధ్యన ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. త్వరలో భూ సేకరణ చేస్తున్నటువంటి గ్రామాలలో పర్యటించి ప్రభుత్వంతో మాట్లాడతానని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ జోనల్ ఇన్చార్జి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు పరిశ్రమ యాజమాన్యానికి కొమ్ముకాస్తున్నారని అన్నారు. 179 బీసీ కాలాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ సమావేశంలో పాల్గొన్న అన్ని సంఘాల ప్రతినిధులు మా ఉద్యమానికి మద్దతుగా గ్రామానికి వచ్చి పర్యటించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు అందరూ కూడా తప్పనిసరిగా కరేడు గ్రామానికి వచ్చి రైతుల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారన్నారు. మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక వేతలతో సారవంతమైన భూములను సోలార్ , భారత్ పెట్రోలియం సంస్థలకు రైతుల భూములను భూసేకరణ పేరుతో కట్టబెట్టేందుకు ప్రయత్నం చేయటం దుర్మార్గమని సమావేశంలో పాల్గొన్న సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్త పరిచారు.







# ఘనంగా ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం వేడుకలు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మే 3)

ప్రపంచ పత్రిక స్వేచ్ఛా దినోత్సవాన్ని పురస్కరించుకుని యర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించింది. స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అధ్యక్షుడు షేక్ బాజీ స్వయంగా కేక్ కట్ చేసి సభ్యులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు అనేవి ప్రజల గొంతుకల్లా పనిచేస్తాయి. ప్రతి జర్నలిస్టు సమాజానికి అద్దం పట్టే బాధ్యతను తన భుజాలపై మోస్తున్నాడు. ఒక జర్నలిస్టు రాసే ప్రతి పదం సామాజిక చైతన్యాన్ని నడిపించే శక్తిని కలిగి ఉ టుంది. అందుకే జర్నలిస్టులు తమ వృత్తిపై గౌరవాన్ని, సమాజంపై బాధ్యతను కొనసాగించాలి. అశాంతి, అవినీతి, అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి సరైన సమాచారం ఇవ్వడమే నిజమైన పాత్రికేయ ధర్మం అని పేర్కొన్నారు. ఈ డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ప్రభావం పెరుగుతున్నా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు ఉన్న ప్రాముఖ్యత ఏమాత్రం తక్కువ కాలేదు. ఒక వార్తను నిర్ధారణతో, నైతిక విలువలతో ప్రచురించడం జర్నలిస్టులు నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిస్టుల కృషి ప్రశంసనీయం. వారు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రభుత్వం గుర్తించి, వారికి అవసరమైన భద్రత, గుర్తింపు కల్పించాలని అన్నారు. అనంతరం బాజీని జర్నలిస్టులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు డాక్టర్ షేక్ వలి సాహెబ్, ప్రెసక్లబ్ ఉపాధ్యక్షులు గర్నెపూడి కోటేష్, జర్నలిస్టులు షేక్ నాసర్ వలి, సిద్దెల నగేష్, ఉప్పలపాటి యేసోబు, అలేటి అనిల్, షేక్ మహమ్మద్ ఖాసిం, ఆవుల యేసుబాబు, కంచి బాల సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.





# నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 3)

పొదిలి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిక పక్కన గల ఆలూరి కంటి వైద్యశాల నిర్వహకులు పి ఖాజావలి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శనివారం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి ఒంగోలు రాయల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యురాలు మన్నెం నాగ సుధామణి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరంలో కంటికి సంబంధించిన , షుగర్, బిపి వంటి పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి ప్రత్యేక అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్‌టిఆర్ వైద్య సేవ, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ ఉన్న వారికి తమ హాస్పిటల్ నందు కంటిపొర, శుక్లము ఆపరేషన్లు ఉచితంగా చేయబడతాయని వైద్యురాలు నాగ సుధామణి తెలిపారు. ఈ శిబిరానికి వచ్చే వారు తమ ఆరోగ్య శ్రీ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పొదిలి పట్టణ, మండల, ఇతర ప్రాంతాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలూరి కంటి వైద్యశాల నిర్వాహకులు తెలిపారు.

# పార్టీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి





(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, మే 3)

పార్టీ అభివృద్ధికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్ అన్నారు. శనివారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని సిద్ధవరం, పెదారికట్ల, ఇరసలగుండం, బచ్చలకూరపాడు, కాట్రగుంట, గరిమనపెంట, గొట్లగట్టు పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లో గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ కమిటీల అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్), తెలుగు యువత రాష్ట్రకార్యదర్శి కామసాని రామిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మువ్వా కాటం రాజు, దేవిరెడ్డి శ్రీను, పరిటాల సుబ్బయ్య, బాపతి కృష్ణా రెడ్డి, కందెర నాసరయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ ను పొగిడిన వ్యక్తి కి రిమాండ్



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మే 3)

మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎనిబేర నతానియేలు భారతదేశానికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌ని పొగుడుతూ సోషల్ మీడియా గ్రూపులో పోస్టులు పెట్టాడు. దీని పై త్రిపురాంతకం ఎస్ఐ బసవరాజు కేసు నమోదు చేశారు. అనంతరం మార్కాపురం ఏజెఎఫ్‌సిఎం కోర్టులో శనివారం హాజరు పరిచారు. న్యాయమూర్తి నతానియేలుకు 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ బసవరాజు మాట్లాడుతూ ఎవరైనా ప్రజలు దేశానికి వ్యతిరేకంగా, దేశ సమగ్రతను దెబ్బతీసేవిధంగా ఎవరైనా పోస్టులు పెట్టిన, వ్యాఖ్యలు చేసిన వారిపై ఇదేవిధంగా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# నాగిరెడ్డిపాలెంలో పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఏపి మారటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య,

## మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 3)
మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో శనివారం మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు శ్రీ సీతా సమేత రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్స కార్యక్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా సత్యకు, రామారావుకు గ్రామంలోని పెద్దలు పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు.అనంతరం గుండె ఆపరేషన్ చేయించుకున్న కంటు గోపికృష్ణ నివాసానికి వెళ్లి అతనిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి. పుల్లారావు,మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మండల టిడిపి నాయకులు మండవ ప్రసాద్, కర్ణ కోటిరెడ్డి, టిడిపి ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, మండవ మురళీమోహన్, నేలపాటి బ్రహ్మయ్య చౌదరి,అనుమోలు సుధాకర్ , గంధం నరసయ్య, చుండి రాజేష్ గ్రామంలో నాయకులు పాల్గొన్నారు.





# నా బిడ్డ భవిష్యత్తుకు భరోసా ఇవ్వండి

## నిరవధిక సమ్మెలో భాగంగా గర్భిణి సీహెచ్‌వో వినూత్న నిరసన









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 3)
'నన్ను గుర్తించండి.. నాబిడ్డ భవిష్యత్తుకు భరోసా ఇవ్వండి' అంటూ సంతనూతలపాడు మండలం మద్దులూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సీహెచ్ వో గర్భిణీ అనూష ప్లకార్డుతో వినూత్న నిరసన చేపట్టడం అందరిని ఆలోచింపజేస్తుంది. అలాగే సీహెచ్ఐవోల పిల్లల సైతం సమ్మెలో పాల్గొని 'అమ్మ ఉద్యోగం అటు.. ఇటు.. మా భవిష్యత్తు ఎటూ' ప్లకార్డులను ప్రదర్శించారు. జిల్లా కలెక్టరేట్ వద్ద ఏపిమిడ్వెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్ హెచ్పీ), కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీఎంసీఏ) ఆధ్వ ర్యంలో సీహెచ్వోల న్యాయమైన డిమాండ్లు పరిష్క రించాలని కోరుతూ నిరవధిక సమ్మె శనివారం 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ నిబంధనలు ప్రకారం ఆరేళ్లు దాటిన సీహెచ్వోలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్మిషన్(ఎన్హెచ్ఎం) కింద సీహెచ్వోలుగా పనిచేస్తున్నామన్నారు. గత రెండు సంవత్సరాలుగా జీతభత్యాలు విషయంలో ఎన్నో సమస్యలను ఎదు ర్కొంటున్నామన్నారు. ఎన్హెచ్ఎంలోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23 శాతం ఇంక్రిమెంటు ఇవ్వాలన్నారు. ప్రతి నెల జీతంతో పాటు ఇన్సెం టివ్ ఇవ్వాలన్నారు. ప్రతి ఏడాది ఐదుశాతం ఇంక్రి మెంట్ ఇవ్వాలన్నారు. ఆర్థిక, ఆర్థికేతర సమస్య లను తీర్చేలా హామీ ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్‌లను నెరవేర్చే వరకు శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీహెచ్‌లు నినాదాలు చేశారు.

# విద్యార్థులకు మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 3)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ , ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని శనివారం కలెక్టర్ ఏ తమీం అన్సారియా గవర్నమెంట్ ఐటీఐ (బాయ్స్), ఒంగోలు ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ ల్యాబ్ ఆన్ వీల్స్ వాహనం ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన శిక్షణ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగ శ్రీను, ఐటీఐ (బాయ్స్, గర్ల్స్) ఒంగోలు ప్రిన్సిపాళ్లు, ఏపీఎస్-ఎస్‌డీసీ ఎడీఎస్‌డీఈ ఎం. శ్రీను, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్కె ఈష్ బాషా, ఏపీఎస్ఎస్‌డీసీ,ఈ. శ్రీనివాస చారి, హెచ్ఆర్, ఎంఐఎస్, ఎస్ ఎస్ డి సి సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు నైపుణ్యాలను అందించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

# సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పోస్టుల భర్తీకి 31 వరకు పొడిగింపు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 3)
పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా యూనిట్‌లోని నెల్లూరు, కోవూరు, కావలి, ఆత్మకూరులలో ఖాళీగా ఉన్న నాలుగు సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి గడువును ఈ నెల 31వతేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి జి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న నాలుగు పోస్టులకు కేవలం ఇద్దరు అభ్యర్థులు మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించినందున, ఈ నోటిఫికేషన్ యొక్క చివరి తేదీని 30 రోజులు పొడిగించారు. ఆసక్తిగల అభ్యర్థులు నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతల ప్రకారం నిర్ణీత ప్రొఫార్మాలో తమ దరఖాస్తులను ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్, నెల్లూరులో మే 31 సాయంత్రం 05.00 గంటలలోపు సమర్పించవలసిందిగా కోరారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై చేస్తున్న దుష్ప్రచారం ఆక్షేపణీయం

## జనసేన ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మే 3)
జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముస్లిం సమాజాన్ని ఉగ్రవాదులు అన్నారని వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని జనసేన ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ తీవ్రంగా ఖండించారు. మార్కాపురం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సాదిక్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సమాజాన్ని పవన్ కళ్యాణ్ ఉగ్రవాదులుగా అన్నారనే దుష్ప్రచారాన్ని వైసిపి కోవర్ట్ నాయకులు పనిగట్టుకొని మరి ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పవన్ కళ్యాణ్ సనాతన ధర్మానికి కట్టుబడిన వ్యక్తి అయినప్పటికీ పరమతాలను ఎప్పుడూ కూడా అఘోరవ పరచే ప్రవర్తనలేదని తెలిపారు. అమాయకమైన ముస్లిం ప్రజలపై వైసిపి నాయకులు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని తెలిపారు. ఇటువంటి నీచ రాజకీయాలు చేస్తే సహించేది లేదని అన్నారు.ముస్లిం వ్యక్తిగా గత 17 ఏళ్ల నుండి పవన్ కళ్యాణ్ దగ్గర రాజకీయ ఓనమాలను నేర్చుకున్నానని, ఆయన ఒక మతానికే కట్టుబడే వ్యక్తి అయితే నా రాజకీయ జీవితం 17 ఏళ్ల క్రితమే అంతరించిపోయేదని తెలిపారు. పవన్ కళ్యాణ్ అన్ని మతాలను సమానంగా చూస్తారని తెలియజేశారు. తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే తగు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సోను, రమేష్, పాపయ్య, చందు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# మార్కాపురంలో ప్రారంభమైన 54వ రాష్ట్రస్థాయి

## సీనియర్ మహిళా హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మే 3)
మార్కాపురంలోని కమల సీబీఎస్సీ స్కూలు గ్రౌండ్స్‌లో 54వ రాష్ట్రస్థాయి మహిళా హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కమల ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ పవన్, లైన్స్ క్లబ్ చైర్మన్ రామకృష్ణలు కలిసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాల చైర్మన్ పవన్ మాట్లాడుతూ గెలుపొందిన వారు ఉప్పొంగక, ఓటమి చెందిన వారు కృంగిపోకుండా ఉండాలా అన్నదే క్రీడారంగంలో నేర్పించిన గుణపాఠం అన్నారు. ఇందుకోసమే ప్రపంచ స్థాయిలో పోటీలు జరగటం ఓటమి గెలుపులను సమానంగా స్వీకరించటంతో విశ్వంలో క్రీడలపై ఇంత ప్రాముఖ్యత పెరిగింది అన్నారు. పోటీల్లో ప్రతిపకణ పరిచిన క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని గుర్తింపు తెచ్చుకోవాలని క్రీడాకారులను కోరారు. లైన్స్ క్లబ్ చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ మార్కాపురంలో ఇటువంటి పోటీలు నిర్వహించడం మాకు సంతోషం కలిగిస్తుందన్నారు. ఇలాంటి పోటీలోని నిర్వహిస్తే తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామాంజనేయులు, జిల్లా హ్యాండ్ బాల్ సెక్రటరీలు రవికుమార్ శ్రీకాంత్ గణేష్ ,లక్ష్మణ్, మహబూబ్ బాషా, ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధి చంద్రశేఖర రావు, సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతా సమేత రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట









(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 3)
మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో శనివారం శ్రీ సీతా సమేత రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టలు రెండు కోట్ల రూపాయల వ్యయంతో ఎంతో సుందరంగా శ్రీ సీతారామ విగ్రహాలను ప్రతిష్ఠించారు. బ్రహ్మ ముహూర్తాన సీతారాముల విగ్రహ ప్రతిష్ట ఎంతో వైభవంగా కన్నుల పండగ, వేద పండితులు ప్రతిష్టించారు. శ్రీ సీతారాముల యంత్ర ప్రతిష్ట, కలశ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, విఘ్నేశ్వరుని ప్రతిష్ట, నిర్వహించారు. అనంతరం వేద పండితులు వైభవంగా శ్రీ సీతారాముల శాంతి కళ్యాణం జరిపించారు. ఆలయ ప్రాంగణంలో రామనామ స్మరణతో మార్మోగింది. దేవాలయంలోని విగ్రహ ప్రతిష్టకు విచ్చేసిన బంధువులు, మిత్రులతో ప్రతి ఇళ్లల్లో సందడిగా మారింది. దేవాలయ ప్రాంగణంలో భక్తులు వేలాదిమంది పాల్గొని కీర్తనలు చేసి ప్రసాద సేకరించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు పాల్గొని అన్నదాన స్వీకరించారు.



# శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 3)

వలేటివారిపాలెం మండలం మాలకొండ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని కందుకూరు

### శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి జయంతి పోస్టర్ ఆవిష్కరణ
### భక్తులకు అందుతున్న వసతులపై అధికారులతో సమీక్ష









ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ వేద పండితులు, అధికారులు ఇంటూరి నాగేశ్వరరావు, అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు ఇంటూరి నాగేశ్వరరావుకి వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ నెల 17వ తేదీన జరగనున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి జయంతి పోస్టర్‌ను ఆలయ ఈవో, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కందుకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 1982వ 10వ తరగతి బ్యాచ్ మిత్రులు చెందిన అందజేసిన మంచినీటి శీతలీకరణ మంత్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం భక్తులు స్వామివారికి తలనీలాలు ఇచ్చే ప్రాంతాన్ని, అన్నదానప్రసాద కేంద్రాన్ని సందర్శించి భక్తులకు అందుతున్న సౌకర్యాలను ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచినీరు, ఇతర ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులు ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించి ఎమ్మెల్యే తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాగర్ బాబు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు మన్నం కృష్ణ, వడ్డెళ్ళ రవిచంద్ర, కూనం నరేంద్ర, తలతోటి మస్తాన్ , 1982 జిల్లా పరిషత్ బాలుర పాఠశాల 10 తరగతి బ్యాచ్ మిత్రులు పాల్గొన్నారు.

# మోడల్ ఆస్పత్రిగా పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం

### ఏడు మండలాల ప్రజలకు ఉపయోగపడేలా దయాలసిస్ సెంటర్
### కోరిన వెంటనే పొదలకూరుకు ఈ సౌకర్యం
### మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ధన్యవాదములు
### టీడీపీ కూటమి ప్రభుత్వంలో చేపట్టిన చర్యలతో ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం
### పొదలకూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో
### దయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా
### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి
### దయాలసిస్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 3)

పొదలకూరులో పెద్దలు వెంకయ్య నాయుడు ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయించుకున్నామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో డయాలసిస్ సెంటర్ ప్రారంభించుకున్నామన్నారు. ఒక్క పొదలకూరు మండలమే కాదు రాపూరు, సైదాపురం, చేజర్ల, మనుబోలు, కలువాయి, సంగం మండలాల్లోని ప్రజలకు ఈ డయాలసిస్ సెంటర్ ఎంతో ఉపయోగపడనుందన్నారు. రోగుల అవసరాల నేపథ్యంలో కోరిన వెంటనే డయాలసిస్ సెంటర్ మంజూరు చేసి, ఈ రోజు ప్రజలకు అంకితం చేసిన సత్యకుమార్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. డయాలసిస్ సెంటర్ కు ముఖ్య అవసరమైన జనరేటర్ తో పాటు అన్ని రకాల వసతులు కూడా కల్పిస్తున్నామన్నారు. పొదలకూరు, వెంకటాచలం సీ.హెచ్.సీలకు జనరేటర్లు, కంప్యూటర్లు, వాషింగ్ మెషీన్లు, ఏసీలు తదితర సామగ్రి అందజేయబోతున్నామన్నారు. రూ.1.85 కోట్లు సీఎస్ఆర్ నిధులతో సీఈఐఎల్(సెంబ్ కార్ప్) కంపెనీ ఆయా పరికరాలను అందిస్తోందన్నారు. ఈ నిధులతో నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నింటిలోనూ ఆర్వో ప్లాంట్లు, ఫర్నీచర్, వాటర్ డిస్పెన్సరీలు తదితర సామగ్రి అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. పొదలకూరులోని 30 పడకల ఆస్పత్రిని 50 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ను కోరామన్నారు. సదరం సర్టిఫికెట్ల జారీ కోసం ఆర్థోపెడిక్ వైద్యుడిని నియమించాలని కూడా విన్నవించామని తెలిపారు. ప్రజలకు వైద్యసేవలు అందించడంలో ఈ ఆస్పత్రి రాష్ట్రంలోనే మూడో స్థానంలో ఉంది. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగింది. సర్వేపల్లి నియోజకవర్గంలోని అన్ని ఆస్పత్రులకు ఒక రూపు తెచ్చే ప్రయత్నంలో ఉన్నామన్నారు. నా స్వగ్రామం అల్లీపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నవలాకులతోటలో జెడ్పీ హైస్కూలుకు 4 ఎకరాల స్థలాన్ని మా కుటుంబమే ఇచ్చింది. ఈ రోజు ఆ భూముల విలువ రూ.30 కోట్ల పైమాటేనని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం మాలలకు అన్యాయం చేయాలని చూస్తోంది

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 3)

శనివారం ఒంగోలులో ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ చైర్మన్ మోషన్ రాజుని రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు, ప్రకాశం జిల్లా మాల జేఏసీ అధ్యక్షులు కొప్పులు ఏడుకొండలు, మాల సంఘాలు ఉద్యోగ సంఘాలు మర్యాదపూర్వకంగా కలిసి ప్రస్తుత పరిస్థితుల్లో ఎస్సీ వర్గీకరణ పేరుతో ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం మాలలకు అన్యాయం చేయాలని చూస్తుందని, అలా చేస్తే మాల సమాజం సహించదని అశోక్ బాబు మండల చైర్మన్ మోషన్ రాజు దృష్టికి తీసుకువచ్చారు. ఇదే సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ వర్గీకరణ చేయాలి అంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనలని ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా, “సరైన జనాభా లెక్క లేకుండా” “ఎంపిరికల్ డేటా లేకుండా” సుప్రీంకోర్టు కేవలం ఉప వర్గీకరణ చేయమంటే ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా వర్గీకరణ చేసి మాలలకు అన్యాయం చేయాలని చూస్తుందన్నారు. సుప్రీంకోర్టు చెప్పినట్లు 59 ఉపకులాల్లో ఏ కులాలు అయితే వెనకబడి ఉన్నాయో వాటిని అభివృద్ధిలోకి తీసుకు రావడానికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని తప్ప, దళితుల మధ్య విభజన వాదం సరైంది కాదన్నారు. అదేవిధంగా పెరిగిన జనాభా అనుగుణంగా తమిళనాడు,1. పంజాబ్ తరహాలో ఎస్సీలకు రిజర్వేషన్ శాతం పెంచాలని,2. ప్రైవేట్ రంగాల్లో ఎస్సీలకు రిజర్వేషన్ అమలు చేయాలని,3. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు అమలు పరచాలని అశోక్ బాబు వినతి పత్రం ద్వారా మండల చైర్మన్ మోషన్ రాజు గారికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా మాలలు జేఏసీ అధ్యక్షులు కొప్పోలు ఏడుకొండలు మాట్లాడుతూ వర్గీకరణ చేస్తే ప్రజా ఉద్యమం ద్వారా ఈ ప్రభుత్వానికి మానవ సత్తుస్సు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ అధ్యక్షులు శాంసన్ ,సహాయ కార్యదర్శి కసుకుర్తి మల్లికార్జున్, టి శ్రీకాంత్, మాల జేఏసీ నాయకులు మేడిది రవి, ఎర్రజల్ల రమేష్, లక్ష్మీనారాయణ ,పిల్లి మాలాద్రి ,బంటుపల్లి, రాజు శాంతరాజు , బాల బదుర్ల, బాల నారాయణ,బాల వెంగయ్య, జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తు మన సంఘాల నాయకులు పాల్గొని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ వినతి పత్రం అందించారు.



# ఉద్యోగులందరూ విధులకు హాజరు కావాలి లేనిచో చర్యలు

### హాజరు రిజిస్టర్‌లో తప్పనిసరిగా సంతకాలు చేయాలి
### సచివాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే
### ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ప్రజలకు సక్రమంగా చేరేలా చూడాలి
### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 3)

సచివాలయ ఉద్యోగులు వారి విధులకు సక్రమంగా హాజరు కానిచో చర్యలు తప్పవని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఉద్యోగులకు హెచ్చరించారు. వలేటివారిపాలెం మండలం శాఖవరం సచివాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పట్టి, రికార్డులను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా చేరేలా చూడాలని, అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఎమ్మెల్యే స్పష్టంగా తెలిపారు.

# తహసీల్దార్ వెంకటేశ్వరావును కలిసిన టిడిపి నాయకులు



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మే 3)

పుల్లలచెరువు ఎంపిటిసి సభ్యులు రాధాకృష్ణ, నీటి సంఘ అధ్యక్షుడు కొలుకులూరి కుమార్ తదితరులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ వెంకటేశ్వరావును కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని సందర్భంగా వారు కోరారు. భూ సమస్యల పైన ప్రత్యేక తీసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తహసీల్దార్ అన్నారు.

# విద్యార్థులతో నీతి కథలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 3)





ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా శనివారం విద్యార్థులతో నీతి కథలు,జాతీయ నాయకుల జీవిత చరిత్రలు,జనరల్ నాలెడ్జ్ మొదలగు పుస్తకాలు చదివించి, గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి పిల్లల్లో అవగాహన కల్పించడం జరిగినది. చివరిగా ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పిల్లలకు మజ్జిగ ప్యాకెట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 32 మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలియజేశారు.



## మే 5 నుంచి చిల్డ్రన్ సమ్మర్ క్యాంప్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 3)
ప్రకాశం బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు చిల్డ్రన్ సమ్మర్ క్యాంపును ఉచితంగా ఎల్‌బీజీ భవన్ లో నిర్వహిస్తున్నట్లు బాలోత్సవ కమిటీ నాయకులు వినోద్, వీరాస్వామి, ప్రజానాట్య మండలి నగర కార్యదర్శి ఇంద్రజ్యోతి, మ్యాజిక్ రామన్, జనవిజ్ఞాన వేదిక నగర కార్యదర్శి రంగారెడ్డి తెలిపారు. గత మూడేళ్ల నుంచి వేసవి కాలంలో 10రోజుల పాటు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేసవికాలములో విద్యార్థులు టివి,సెల్ ఫోన్ లకు బానిసలు కాకుండా వారిలోని సృజనాత్మకతను బయటకి తీయడానికి సైన్స్ ప్రయోగాలు, క్రాఫ్టింగ్, ఫన్ని మ్యాథ్స్, సెల్ఫ్ డిఫెన్స్, మెమరీ గేమ్స్, మ్యాజిక్, పాటలు, ఆటలు, కథలు నేర్పించడం, మహనీయుల జీవితాలు పరిచయం చేయడం జరుగుతుందన్నారు. 4వ తరగతి నుండి 10వ తరగతి లోపు విద్యార్థులు మాత్రమే ఈ క్యాంపులో పాల్గొనాలి. రిజిస్ట్రేషన్ కోసం 9490300412, 9290039482 నంబర్లకు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోగలరు.

## వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి కి కీలక పదవి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 3)
తెలుగుదేశం పార్టీ నాయకులు దేవరపాలెంకు చెందిన వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి కి కీలక బాధ్యతలు అప్పగించారు. నెల్లూరు రూరల్ మండల ఎమ్మెల్యే కార్యాలయ ఇన్చార్జిగా వేమిరెడ్డి సురేందర్‌రెడ్డికి బాధ్యతలు అప్పగిస్తూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శనివారం ప్రకటన జారీ చేశారు. గతంలో వేదగిరి నరసింహస్వామి దేవస్థాన చైర్మన్‌గా వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి పనిచేశారు. సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ కోసం నిరంతరం శ్రమించి దేవరపాలెం గ్రామంలో మెజారిటీ తీసుకుని వచ్చారు.

# సంపద సృష్టి పేరుతో స్కాంలు

### నో స్కీమ్స్ ఓన్లీ స్కామ్స్

### వెంకటగిరి వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 3)
నెల్లూరు వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో వెంకటగిరి వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ అరాచకం పరాకాష్టకు చేరింది. నో స్కీమ్స్ ఓన్లీ స్కామ్స్..సంపద సృష్టి పేరుతో స్కాంలు చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి ఆలోచన నుండి పుట్టిన వాలంటీర్ వ్యవస్థ గురించి ఎన్నికలకు ముందు గౌరవ వేతనం 5 వేల నుండి 10 వేలు ఇస్తామని చెప్పి రాష్ట్ర వ్యాప్తంగా వున్న 2లక్షల పైన వాలంటీర్‌లను తొలగించారు. విజయవాడ వరదల సమయంలో ప్రజలు అందరూ వాలంటీర్ లను తలచుకున్నారు. వాలంటీర్ ఇంచార్జ్‌గా నాగార్జునను నియమించారు. వెంకటగిరిలోనే ఈ ప్రక్రియ మొదలుపెట్టాం.. జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు పెద్దపీట వేస్తారన్నారు. వెంకటగిరి నియోజక వర్గంలో జరిగే అన్యాయాలు అక్రమాలు చూస్తూ ఉన్నా పోలీసు స్టేషన్ లోనే కేసులు విచారణ తీర్పులు జరుగుతున్నాయి. వెంకటగిరి మున్సిపాలిటీలో చైర్ పర్సన్ పై పెట్టిన అవిశ్వాసం పెట్టిన కూటమి నేతలు ఓడిపోయారు. వెంకటగిరి నియోజక వర్గంలో ప్రభుత్వ భూములు లాక్కోవడం,ఇసుక కనిపిస్తే దోచుకోవడం పక్క రాష్ట్రాలకు తరలించేస్తున్నారు. కలువాయి మండలం తెలుగురాయపురం, రాజుపాలెం వద్ద అక్రమంగా ఇసుక రీచ్ లు ఏర్పాటు చేసి రోడ్లు వేసి ఇసుక తరలిస్తూనే ఉన్నారు,అధికారులకు చెబితే తూతూ మంత్రంగా తనిఖీలు చేపట్టడం తప్ప చర్యలు లేవు. ఎంత దారుణం అంటే అక్రమ ఇసుక తరలిస్తున్న టిప్పర్ రోడ్డులో ఆగిపోతే ఆ విద్యార్థులు నడుచుకుంటూ వెళ్లారు. అక్రమార్కులు భయపడే రోజులు పోయాయి, అధికారులు,ప్రభుత్వం ఏమి చేస్తున్నారు. అక్రమ ఇసుక మొత్తం బెంగుళూరుకు తరలిస్తున్నారు. సైదాపురం లో క్వార్జ్ అక్రమ మైనింగ్ పై ఓ సినిమా తీయొచ్చు. అధికారికంగా మైన్స్ ఉన్న వారిని బెదిరించి 50 శాతం వాటా మాకే ఇవ్వాలి అంటూ మైన్‌లు మొత్తం తమకే ఇస్తే వ్యాపారం చేసి వచ్చిన దానిలో 50 శాతం ఇస్తా అంటున్నారు. ఫిని క్వార్జ్ ప్రైవేటు లిమిటెడ్..జనవరి 25, 2025 లో 5 మంది డైరెక్టర్ లుగా మన్నెమాల విజయ కుమార్ రెడ్డి ఎండీగా మేకా రవీంద్ర బాబు,ముళ్ళపూడి ప్రభాకర్ రావు,వీర్రాజు మావూరి , డైరెక్టర్‌లుగా ఒక కంపెనీ స్థాపించారు. నాలుగు నెలల ముందు స్థాపించిన ఫిని క్వార్జ్ కంపెనీ ఒక్కటే క్వార్జ్ ఖనిజం మొత్తం ఎగుమతులు చేస్తుంది. మరి ఎన్నో సంవత్సరాలుగా వున్న కంపెనీలు మాత్రం మూత బడిపోయాయి. మేం అధికారం లోకి వస్తె ఈ కంపెనీ అక్రమ వ్యవహారాలు అన్ని బయటకు తీస్తాం. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు వాడుతూ అరాచక శక్తులు విజిలెన్స్ అధికారులు గా వ్యవహరిస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నట్టు,అడవుల్లో కూడా అక్రమ మైనింగ్ చేస్తుంటే మాట్లాడరా?కాకినాడ లో సీజ్ ద షిప్ అన్న పవన్ సైదాపురం లో జరుగుతున్న అక్రమ మైన్ పై మాట్లాడాలి. రౌడీ షీటర్ లతో అక్రమ మైన్ లు నడిపిస్తున్నారు. అక్రమ మైనింగ్ చేస్తే అనుమతులు అవసరం లేదు,అక్రమ ఇసుక తరలిస్తుంటే అనుమతులు అవసరం లేదు,కానీ అక్రమ మైన్ లు సందర్శకోసం వెళుతున్న వైసిపి నాయకులను మాత్రం అనుమతులు తీసుకోవాలని పోలీసులు అడ్డుకుంటారు. అక్రమ వ్యవహారాలు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకు వెళతామన్నారు. కూటమి ప్రభుత్వం ఒక్క రూపాయితో వురసా కంపెనీకి 60 ఎకరాలు ఇవ్వడం ఏంటి?..సంపద సృష్టి అంటే రాష్ట్రం లో అన్ని వనరులు దోచుకోవడమేనా..

ప్రధాన మంత్రి సభలో లోకేష్ స్టేజ్ మీద ఎందుకు కూర్చున్నారో? సంక్షేమ పథకాలు అమలు చేయకుండానే గతం లో కంటే ఎక్కువ అప్పులు చేశారు,ఆ డబ్బులు ఎక్కడకు పోయాయే. అమరావతి రాజధాని అనేది పెద్ద కూటమి ప్రభుత్వం మరో రెండేళ్లు మాత్రం అధికారంలో ఉంటుంది 2027లో జమిలి ఎన్నికలు వస్తాయి. వైసిపి సింగిల్ లార్జెస్ట్ పార్టీ గా అవతరించబోతుంది ఇది పక్కా అని జోస్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డితో పాటు సైదాపురం మండల కన్వీనర్ మనరపు రవి, వైసిపి నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రాపూరు మండల కన్వీనర్ మధురెడ్డి, కలువాయి మండల కన్వినర్ కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులరాజు మరి కొంతమంది మండల నాయకులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలతో నిఘా

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 3)
ప్రకాశం జిల్లా పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలు, ట్రాఫిక్, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ ,ఇతర పోలీసింగ్ అవసరాల కోసం మద్దిపాడు మండలం, ఎడుగుండ్లపాడు శ్రీ హర్షిణి కాలేజీ చైర్మన్ గోరంట్ల రవి కుమార్ అనే వ్యక్తి శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌కి అత్యాధునిక సాంకేతికతతో కూడిన డీజేఐఆర్ 3ఎస్ డ్రోన్ కెమెరాను అందచేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్‌ను బహూకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్‌ను మద్దిపాడు పోలీస్ స్టేషన్‌కు జిల్లా ఎస్పీ అందచేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం నేరాల నియంత్రణలో, శాంతిభద్రతల పరిరక్షణలో, అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సిబ్బందికి ఎంతోగా ఉపయోగపడుతుందని, ఈ డ్రోన్ కెమెరా అధిక రిజల్యూషన్ కలిగిన చిత్రాలు ,వీడియోలను తీయగలదని, దీని ద్వారా విస్తృతమైన ప్రాంతాలను నిఘా ఉంచడానికి, నేరస్థలాలను పరిశీలించడానికి మరియు ట్రాఫిక్‌ను పర్యవేక్షించడానికి వీలవుతుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలకు అవకాశం ఉన్న శివారు/నివాసిత ప్రాంతాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగానే గుర్తించి అక్కడకు డ్రోన్లను పంపి నిఘా ఏర్పాటుచేశామన్నారు. వీవీఐపీలు, వీఐపీల బందోబస్తుల్లోనూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాల సాయంతో పర్యవేక్షిస్తున్నామన్నారు. ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాలు ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు వీటిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. పోలీసుల సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందని, దీని ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించటానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్ శ్రీకాంత్ బాబు, మద్దిపాడు ఎస్సై శివరామయ్య , సిబ్బంది ఉన్నారు.







# పురిటి పిల్లల ఐసీయూ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 3)
సింహపురి వైద్య సేవ సమితి రిజిస్టర్డ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జయభారత్ హాస్పిటల్‌లో పురిటి పిల్లల ఐసీయూ (నవజాత శిశు ఇంటెన్సివ్ కేర్ యూనిట్) నూతనంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఐసీయూ యూనిట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ “సింహపురి వైద్య సేవ సమితి ట్రస్ట్ గత నాలుగు దశాబ్దాలుగా పేదలకు, సామాన్యులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందిస్తూ, నిజమైన సేవా దృక్పథాన్ని చూపుతోంది. దాతల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జయభారత్ హాస్పిటల్ యాజమాన్యం అభినందనీయమైంది. భవిష్యత్తులో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహించడానికి మా సంపూర్ణ సహకారం ఉంటుంది” అని చెప్పారు. మద్యం విధానాలపరంగా గత ప్రభుత్వం చేసిన విఫలతలను ప్రస్తావించిన మంత్రి “నాసిరకం మద్యం కారణంగా అనేక పేద ప్రజలు డయాలసిస్ బాధితులవగా, వారి బాధలు అర్థం చేసుకున్న కూటమి ప్రభుత్వం గత 10 నెలలలో 18 నూతన డయాలసిస్ కేంద్రాలు ప్రారంభించింది. ఈ రోజు వింజమూరు, పొదలకూరు కేంద్రాల ప్రారంభం జరిగినది. త్వరలోనే వెంకటగిరిలో కూడా డయాలసిస్ సెంటర్ ప్రారంభం అవుతుంది” అని తెలిపారు. “గత తొమ్మిది సంవత్సరాలలో కేవలం 45 డయాలసిస్ కేంద్రాలు మాత్రమే ఏర్పాటు కాగా, కూటమి ప్రభుత్వం పదేళ్లలోనే 18 కేంద్రాలను ఏర్పాటు చేయడం గర్వకారణం. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం ద్వారా ఈ సేవలు మరింత విస్తరించాయి” అని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో సింహపురి వైద్య సేవా సమితి ప్రధాన కార్యదర్శి నాగారెడ్డి హరికుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ బాల సుబ్బారావు, కోశాధికారి గుర్రం సుధాకర్, ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, జయభారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.








On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com